ఈ వారం కథ

# లిటిల్ ఏంజిల్

అరిగె రామారావు

"మూడొందల రూపాయలు అప్ప ఇవ్వండమ్మా!" శాంతి మరోసారి అలివేలును దీనంగా అర్థించింది.

పై వాక్యంలో పేర్లు తారుమారైనట్లూ, చదవటానికి కొంచెం ఇబ్బందిగానూ వుంది కదూ!

మనకేకాదు అలివేలుక్కూడా ఇబ్బందిగానే వుంది. కొంచెం ఇబ్బందిగా కాదు మహా ఇబ్బందిగా వుంది. తనింట్లో పన్జేసే పనిమనిషికి 'శాంతి' అనే వాజూకు పేరుండటం, తనకేమో 'అలివేలు' అనే సాదాసీదా పేరుండటం ఇబ్బందిగానూ, కంటగింపుగానూ వుంది. తన ఖర్మానికి తన తల్లిదండ్రులు తమ ఇలవేల్పుల పేరు అలివేలు అనే పాతకాలం పేరు పెట్టారు. పోనీ, దీనికి దీని వాళ్ళయినా ఏ అచ్చమ్మనో, బుచ్చమ్మనో, రత్తి అనో సత్తి అనో మామూలు పనిమనుషుల పేర్లు పెట్టి వుండొచ్చుకదా!... శాంతి అంట శాంతి!...

గమ్మత్తు ఏమిటంటే – అందమైన పేర్లు పెట్టుకోవటానికి కాసుతోగానీ, క్లాసుతోగానీ పన్లేదు! సోషల్ స్టేటస్ వుండాలనే రూలు గూడా లేదు. రిక్షారంగడి కూతురుపేరు రతి కావొచ్చు. అంట్లుతోమే అచ్చమ్మ కూతురుపేరు శ్రీదేవి అవ్వొచ్చు!

పోతే, శాంతి పేరొక్కటేకాదు మనిషి కూడా వాజూగ్గా వుంటుంది. తినేది పాచి అన్నాలూ, పచ్చడి మెతుకులైనా మనిషి చూస్తానికి నిండుగా నిగారింపుగా వుంటుంది. మంచి కళగల మొగం. అందుకే ఈ శాంతి అంటే తనకు తగని వళ్ళుమంట. దీని పేరూ, దీని వంటితీరూ వాజూగ్గా వుండటమేకాదు, ఆఖరికి దీని రెండేళ్ళ కూతురు రాణి కూడా నైస్‌గా, ఎర్రగా బొద్దుగా ముద్దుగా వుంటుంది. దీని ఈడుదే తన కూతురు అఖిల పీలగా, అనాకారిగా వుంటుంది.

ఈ అమ్మగారి మనస్సులో తనమీద ఇంత ఇది వుందని శాంతికెట్లా తెలుస్తుంది పాపం!

అలివేలు కోపంగా, "ఒకేసారి మూడొందలడిగితే మేం మాత్రం ఎక్కణ్నుంచి తెస్తాం? పోనీ, ఆ అడిగేది పదీ పాతికన్నా కాదు!" అంటూ సాగదీసుకుంది.

శాంతి అవసరం అలాంటిది. పదీ పాతికతో తీరేది కాదు!

శాంతి మొగుడు శామ్యుయేల్‌కు ఇళ్ళకు సున్నా లేసే పని. నిన్న ఒక ఇంటికి సున్నం వేస్తూ నిచ్చెన మీద నుంచి కాలుజారి కింద పడ్డాడు. ఆ పాటుకు కాలు విరిగింది. ఆ ఇంటి ఓనర్ ఒక రిక్షా పిలిపించి అందులో వేసి ఇంటికి పంపించాడు. తను ఇళ్ళలో పనన్నీ చేసుకొని ఇంటికెళ్ళేసరికి ఇంట్లో మొగుడు మూలుగుతూ పడి వున్నాడు. తను గుండెలు బాదుకొని ఏడ్చింది. ఇరుగు పొరుగువాళ్ళు వచ్చి ఓదార్చారు. వాళ్ళు చెప్పిన కూరగాయ వైద్యాలు అవీ ఇవీ చేసింది నొప్పి



మాత్రం తగ్గలేదు. కాలు ఇంత లావు చేసింది. చీకటి పడేసరికి జ్వరం కూడా వచ్చింది. బాధ భరించలేక రాత్రంతా పెడబొబ్బలు పెట్టాడు. విరిగిన ఎముకలకు చార్మినార్ దగ్గర కట్లు కడతారు అక్కడికి తీసుకెళ్ళమని అందరూ ఉచిత సలహాలిచ్చారు. కనీసం మూడొందలన్నా దగ్గర పెట్టుకోవాలన్నారు. విరిగిన ఎముక అతుక్కొని కాలు మళ్ళీ బాగయ్యేదాకా ఈ సంసారం ఎట్టా

నెట్టుకురావాలిరా ఏసు దేముడా అని నిన్నట్నుంచీ దిగులుతో కుళ్ళిపోతూంది. తల్చుకుంటే ఏడ్పు పొర్లుకొస్తోంది...

శాంతి ప్రాధేయబడ్డకొద్దీ అలివేలు ఊరికే సాగ దీసుకుంటూంది.

ముందు ఎంత సాగదీసుకున్నా చివరకు ఆమే ఇస్తుందని శాంతికి బాగా నమ్మకం. ఎందుకంటే తాను పన్జేసే మిగతా ఇళ్ళవాళ్ళు అంతంతమాత్రం వాళ్ళే! తను అడిగినప్పుడల్లా కాస్తో కూస్తో డబ్బు సాయం చేసేది ఈ అలివేలమ్మే! కాకపోతే, పదిసార్లు బతిమాలించుకోందే ఇవ్వదు. పైగా, తన అవసరం కనిపెట్టి అప్పటికప్పుడు ఏవేవో ఎగస్ట్రా పనులు పురమాయిస్తుంది. ఇల్లు బూజు దులిపి పెట్టమంటుంది. లేకపోతే, దొడ్లో చెట్లకు పాదులు తీసి పెట్టమంటుంది. కాకపోతే, దుప్పట్లన్నీ వేసి అవన్నీ ఉతికిపెట్టమంటుంది. అప్పకోసం తను చచ్చినట్లు ఆమె చెప్పే పై పన్లన్నీ చేసిపెడుతుంది...

అలివేలు భర్త భోంచేసి ఆఫీసుకెళ్ళిపోయాడు. తీరిగ్గా కూర్చొని టీవీ చూస్తోంది. తన కూతురు అఖిలా, శాంతి కూతురు రాణీ ముందుగదిలో ఆడుకుంటున్నారు. ఈ లోపల శాంతి తడిబట్టలు డాబాపైకి తీసుకెళ్ళి ఆరేసి వచ్చింది. తడిచే తులు చీరకొంగుకు తుడుచుకుంటూ వచ్చి మళ్లీ "ఏవమ్మా డబ్బులమ్మా! అతను ఇంట్లో పడి ఒకటే మూల్గుతున్నాడు. పాతబస్తీకి తీసుకెళ్ళి కాలికి కట్టు కట్టించుకు రావాలమ్మగారూ!" దిగులుగా, దీనంగా అడిగింది.

"అబ్బ, ఇస్తాలేగానీ ఊరికే సతాయించకు! ముందు కాస్త టీ పెట్టి ఆ ముసలాయనకిచ్చి నాక్కూడా తీసుకురా!" 'ఈ టీవీ' 'ఘుమఘు మలు' చూస్తూ అంది.

ఆ మాటతో శాంతికి కాస్తంత మనస్సు కుదుట పడింది. 'అమ్మయ్య!' అని మనస్సులో అనుకొని టీ తయార్జేయటానికి కిచెన్లోకి వెళ్ళింది...

అలివేలు 'ముసలాయన' అన్నది ఆమె మామ గారి గురించి. ఆ ముసలాయనకు ఒక పేరు వుంది. ఆ పేరు రామ్మూర్తి. రిటైరయి ఇంట్లోనే వుంటున్నాడు కాబట్టి 'ముసలాయన' అయిపో యాడు. పైగా, రిటైరయితే వచ్చిన డబ్బంతా ఆయన చిన్నకూతురు పెళ్ళికి ఖర్చుచేసేశాడని ఆయనంటే అలివేలుకు కోపం.

శాంతి ఇచ్చిన టీ త్రాగుతూ, "ఇవ్వాళ సికిం దరాబాద్ \మోండా మార్కెట్‌కెళ్ళి పచ్చడి మామి డికాయలు కొట్టించుకురావాలి! మళ్ళీ ఎండలు ముదిరితే కుదిరిచావదు!" మెల్లగా, లయగా అంది.

పచ్చడి మామిడికాయలు మాట వినగానే శాంతికి గుండెల్లో రాయి పడింది. చచ్చానురా దేముడా అనుకుంది. డబ్బులిస్తాలే అన్నప్పుడే తనకు అను మానం వచ్చింది. మహాతల్లి, ఈసారి తనకీ పని పెట్టిందన్నమాట! ఇప్పడీ ఎండలో ఆమె వెనకాలబడి పోవాలి. ఆ సంచులన్నీ మోయాలి అనుకుంది మనస్సులో.

పైకి, "మామయ్యగారు ఇంట్లో ఖాళీగానే వుంటు న్నారు కదమ్మా! ఆయన్ని పంపకూడదు?" తప్పిం చుకోవటానికేదో అంది.

"అయ్యో రాతా, మాకంత ఇది కూడానా?" అని మదురు కొట్టుకుంది.

రామ్మూర్తి అదొక మాదిరి మనిషి. పెద్దగా ఏదీ పట్టించుకోడు. ఇంట్లో వున్నంతసేపూ 'హిందూ' పేపర్లో తలదూర్చి కూర్చుంటాడు.

మళ్ళీ, "పిల్లలెలావమ్మా?" అంది.

"పిల్లలిద్దరూ ఆయనకు అలవాటేగా. ఆయన చూచుకుంటాడులే! ఏం దొబ్బుడాయా, ఆ మాత్రం చూచుకోడా?" అంది.

దేనికది చెబుతూంది. ఆమె మాటకు అడ్డు చెబితే ఇచ్చే డబ్బులు గూడా ఇవ్వదు. అవసరం తనది. చచ్చినట్లు పోవాల్సిందే! భర్తకి కట్టు కట్టించాలంటే తనకు మరోదారి లేదు మరి!

తీరా వాళ్ళు బయలుదేరబోతుంటే అలివేలు కూతురు అఖిల ఏడ్పులంకించుకుంది. తానూ వస్తానని తల్లి కాళ్ళను చుట్టేసుకుంది.

రాణీని మాత్రం ముసాలయన దగ్గర వదిలేసి అఖిలను తీసుకొని బయలుదేరారు.

వాళ్ళు అటు వెళ్ళగానే రామ్మూర్తి తన మనవ రాలు ఆడుకొనే బొమ్మలన్నింటినీ రాణీ ముందు పడేశాడు. ఆ బొమ్మల్ని చూడగానే దానికి బోలెడు ఆనందం కలిగింది. వాటితో ఆడుకోసాగింది... ఆయన మళ్ళీ పేపర్లో తల దూర్చారు.

మరి కాసేపటికి ఆ ఇంటి ముందు ఒక ఆటో వచ్చి ఆగింది. అందులోంచి ముందొక లావుపా టామె దిగింది. ఆమె వెనకాలే సూటుకేసులూ, పరుపు చుట్టలూ, వైరు బుట్టలూ, సంచులూ మంచినీళ్ళ కూజా గ్లాస్ట్రా దిగాయి.

ఆ తర్వాత మారీ డ్రెస్సుల్లో వున్న యిద్దరు యువ తులు దిగారు. వాళ్లు చాలా దూరపు ప్రయాణం చేసి వస్తోన్నట్టున్నారు. బట్టలు నలిగిపోయి, ముఖాలు వాడిపోయి నీరసంగా వున్నారు.

రామ్మూర్తిగారు వాళ్ళ వంక ఆశ్చర్యంగా చూస్తో న్నారు. కొత్త మొఖాలు– వీళ్లెవరో ఆయనకి తెలియదు.

ముందుగా ఆడవాళ్ళు లోపలికి వచ్చారు. లావు పాటామె, "అలివేలూ, అమ్మాయి అలివేలూ!" అని దీర్ఘం తీస్తూ పరుపు చుట్టి ఒకటి చంకన పెట్టు కొని గుగుననడుస్తూ నేరుగా లోపలికెళ్ళిపోయింది.

ఆమె వెనకాతలే ఆమె కూతుళ్లు కాబోలు ఆ ఆడపిల్లలిద్దరూ లోపలికెళ్ళారు. వెళ్ళుతూ వెళ్లుతూ తన వంక వోరకంట చూచి తలలు ప్రక్కకి తిప్పకొని వెళ్ళారు.

ఆరోవాడికి డబ్బులిచ్చి పంపించేసి, రెండు చేతుల్తో రెండు సూట్‌కేసులు పట్టుకొని ఆకర్ష ఒకాయన రంగప్రవేశం చేశాడు.

ఈయన కూడా 'అమ్మాయి అలివేలూ!' అంటూ లోపలికెళ్లకుండా చేతిలోని సూట్‌కేసులను విసుగ్గా క్రింద కూలేసి రామ్మూర్తిగారి కెదురుగా వున్న సోఫాలో కూలబడ్డాడు.

"మీరు మా అలివేలు మావగారా?" అని అడి గారు.

అవునన్నట్టు ఆయన తలవూగించారు.


వెంటనే లేచి నిలబడి "ఐయాం ఎస్సెస్‌రావు, బరంపురం!" అంటూ కరచాలనం చేశాడు.

మళ్లీ వెంటనే కూర్చుంటూ "మీ కోడలకు నేను బాబాయి వరస అవుతాను బావగారూ!" అంటూ వరస కలిపాడు.

ఆయన పొట్టిచతేఉల టీషర్టును ఇన్‌షర్టు చేసు కున్నాడు. డ్రస్ మోడరన్‌గా వున్నా మనిషి మాత్రం 'ఓల్డ్‌టైమర్' లాగా వున్నాడు. పాత తెలుగు సిన్మాల్లో రమణారెడ్డిలాగా వున్నాడు.

అంతలో లోపల్నుంచి ఒకమ్మాయి వచ్చి గడప వతల నిలబడింది. "అలివేలక్క లోపల కూడా లేదు. ఎక్కడికి వెళ్ళింది అంకుల్?" అని అడిగింది.

ఎక్కడికి వెళ్ళిందో చెప్పి, "మీరొచ్చే సమయానికి అమ్మాయి యింట్లో లేకుండా పోయిందే!" అని



నొచ్చుకున్నారు.

"లోపల కిచెన్లో పాలూ అవీ వున్నాయి. కాఫీలు పెట్టుకొని తాగండమ్మా! అంతలోకి అమ్మాయి వచ్చేస్తుంది..." అన్నారు.

"ఫర్లేదు అంకుల్!" ఆ పిల్ల మృదువుగా నవ్వుతూ లోపలికెళ్ళిపోయింది.

అంతలో ఎస్పెస్‌రావు తమ సొంత విషయాన్ని తన ధోరణిలో తాను ఏకరువు పెట్టసాగాడు...

ఉద్యోగ రీత్యా వాళ్ళు బరంపురంలో వుంటున్నారు. ఆయనకు సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉద్యోగం. ఆడిట్ ఆఫీసరుగా చేస్తోన్నాడు. వచ్చే సంవత్సరం రిటైరు కాబోతున్నాడు. యల్.టి.సి. మీద ఫామ్లీతో షిరిడి కెళ్ళివస్తోన్నారు. అలివేలును ఎప్పుడో ఆమె పెళ్ళిలో గుంటూర్లో చూశారు. అలివేలుకు కూతురు పుట్టినట్టు గుంటూరు నుంచి వచ్చే వుత్తరాల ద్వారా తెలియడం తప్ప ఈ మధ్యకాలంలో చూళ్లేదు. అలివేలునూ, అలివేలు కూతుర్నూ చూచిపోదామని సికిందరాబాద్లో జర్నీబ్రేక్ చేశారు. ఆటోడ్రైవర్‌తో దారిపొడగునా గొడుగు పడుతూ అడ్రసు వెతుక్కుంటూ వచ్చారు.

మిస్టర్ ఎస్పెస్‌రావు అలా ఏకధాటిగా మాట్లాడేస్తోంటే రాణి వూరికే ఆయన వంకే చూస్తోంది. వూరికే చిలకనవ్వులు ఒకబోస్తోంది.....

ఎర్రగా, బొద్దుగా ముద్దులు మూటగట్టుతున్నట్లున్న రాణీని చూస్తోంటే ఎస్పెస్‌రావుగారికి బహు ముచ్చటేసింది. రాణీని ఎత్తుకున్నారు.

ఈ రాణీ ముండకు కొత్తా, భయం ఏ మాత్రం లేదు. చక్కగా ఆయన చంకనెక్కింది.

రాణి లేతబుగ్గల్ని ప్రేమగా, ముద్దుగా, వుణుకుతూ "మా అలివేలు కూతురా?" అన్నాడు.

"అబ్బే కాదండీ, మా పనిమనిషి కూతురు!" అన్నారు.

"వెరీనైస్ బేబీ!" మళ్ళీ రాణీ బుగ్గల్ని వుణికాడు.

తన అన్నది ఆయనకు వినిపించలేదేమోనని, "ఏవండీ ఎస్పెస్‌రావు గారూ, ఆ పిల్ల ఎవరనుకుంటున్నారు? మా పనిమనిషి కూతురండీ బాబూ!" అని గట్టిగా అన్నారు.

"అలా గట్టిగా అరుస్తావెందుకు? నాకు వినిపించదనుకుంటున్నావా? చెవులో మిషన్‌కూడా వుందండీ బాబూ— ఇదిగో చూడండీ!" అంటూ ప్రక్కకి తిర్గి తన కుడి చెవులోని మిషన చూపించాడు.

"ఐసీ!" అని రామ్మూర్తిగారు బుర్రగోక్కున్నారు.

ఎస్పెస్‌రావు రాణీని దింపకుండా ముద్దులు పెట్టుకుంటూ లోపలికి ఎత్తుకొని వెళ్ళాడు.

'ఏది ఏమైనా మిస్టర్ ఎస్పెస్‌రావు ఈజ్ వెరీనైజ్ జెంటిల్‌మేన్! ఏ విధమైన పట్టింపుల్లేని విశాల హృదుడు సుమా!" అనుకున్నారు రామ్మూర్తిగారు.

నిజానికి తవక్కూడా ఈ రాణీ ముండ తెగ ముద్దు వస్తుంది. కానీ కోడలుకు దడిచి ముద్దుగా దీన్ని చేరదీయదు.

—ఆయన మళ్లీ 'హిందూ' పేపర్లో తలదూర్చారు.....

*** *** ***



**కారణం**

"ఏంటీ, మన కాలేజీలో అగ్గి బరాటా అని పేరున్న రాగిణికి ప్రేమ లేఖ రాశావా? ఆమెసీ గూబ పగలగొట్ట లేదూ"

"నా ఉత్తరం ఆమెకు అందితే గదా పగలగొడుతుంది"

"ఆ ఉత్తరం ఎందుకు అందలేదు"

నేను పోష్టులో వేస్తేనే కదా ఆమెకు అందేది?

"ఆ!!!"

— వి.వి.సీతారాదాసు గుంటూరు.

ఆ మండు టెండలో అఖిలను చంకనేసుకొని ఈ అలివేలమ్మ వెనకాలబడి మొండా మార్కెట్ అంతా తిరగడం శాంతికి దుర్భరంగా వుంది.

ఈమెగారు కావాల్సినవేవో చకాచకా కొనడం లేదు. గీచిగీచి బేరాలాడుతుంది. ఇక్కర కారు అక్కడని, అక్కడ కారు ఇక్కడని మార్చడంతో వూరికే త్రిప్పిస్తోంది. అఖరికి ఎలాగో రెండుచోట్ల రెండురకాల మామిడి కాయలు కొననది వాట్ని ముక్కలు కొట్టేది వేరేచోట. అక్కడ జనం చాలా మంది వున్నారు. తనని ఆ ఎండలో అక్కర నిలబెట్టి తాను మాత్రం నీడపట్టున నిలబడింది. కూతురూ తనూ చెరకురసాలు త్రాగారు. నువ్వు కూడా తాగు అని మాటవరసకు కూడా అన్లేదు. తనకు నోరెండిపోతుంటే చలివేంద్రం దగ్గరికెళ్ళి నీళ్ళు తాగి వచ్చింది. ఆ గుంపులో జొరబడి ఎలాగైతే ముక్కలు కొట్టించుకొని వచ్చింది.

మామిడి ముక్కలతో సరిపోలేదు. కారప్పొడి, ఆవపిండీ, వెల్లుల్లిపాయలూ కొనాలి. ఒక పట్టాన ఈమెకు ఏదీ నచ్చదు. రెండు చేతుల్లో రెండు సంచులు మోస్తూ ఆమె వెనకాలపడి షాపులన్నీ తిర్గింది. యాంత్రికంగా ఆమె వెంట తిర్గుతుందే కానీ శాంతి మనస్సంతా యింటి మీదే వుంది. తన భర్త ఎంత బాధపడుతున్నాడో ఏంటో? నిద్దరపోయాడో లేదో? ఎంత తొందరగా యింటి కెళ్ళిపోదామా, ఈ అమ్మగారిచ్చే డబ్బుతో ఎంత తొందరగా తన భర్తని కట్టుకట్టించడానికి తీసుకుపోదామా అని మనస్సులో వేగిరపడుతూంది......

*** *** ***

రామ్మూర్తిగారు మధ్యలో ఎందుకో పేపర్లోంచి తలఎత్తి చూశారు ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి ఆయన అవాక్కయిపోయారు. కళ్లద్దాల్ని పంచె కొసతో బాగా తుడిచి మళ్ళీ పెట్టుకొని మరీ చూశారు....

రాణి వేషం మారిపోయింది. అస్సలు దాని రూపే మారిపోయింది. షాంపూలో తలంటుపో



సిన వుంగరాల జుట్టూ– మొఖానికి మందంగా కొట్టిన పౌడరు కోటింగ్– అందంగా నిండుగా పెట్టిన తిలకంబొట్టూ– కాటుక వత్తుగా పెట్టిన కళ్ళూ – దిష్టిచుక్కలాగా బుగ్గనపెట్టిన నల్లటి చుక్కా– ఖరీదైన రెడీమేడ్ గౌనూ.. బంగారు బొమ్మలాగా తయారు చేయబడిన రాణీని కూచి 'ఎంత అందంగా వున్నావే ముండా!' మనస్సులో అనుకొని తెగ ఆశ్చర్యపోయారు.

ఎస్సెస్‌రావుగారి కూతుళ్ళు కూడా స్నానాలూ గట్రా చేసి చీరెలు సింగారించి వున్నారు. విరబోసుకున్న తడిజుట్టును ఆరబెట్టుకుంటూ రాణీతో ఆటలు ఆడుకుంటున్నారు. ఈ రాణీ ముండ కూడా క్రొత్తమనుషులవే బెదురకు కూడా లేకం ఉడా వాళ్ళతో ఆడుతూ కేరింతలు కొట్టుతూంది.

ఏది ఏమైనా వీళ్ళు చాలా విశాల హృదయులు సుమా అనుకున్నారు. ప్రస్తతం విశాల భావాలు గల రామ్మూర్తి గారికి ఇదొక అరుదైన అనుభవం; అనందదాయకమైన విషయం.

మనుషులంతా ఈ ఎస్సెస్‌రావుగారి కుటుంబం లాగే వుంటే ఈ లోకమంతా వసుధైవ కుటుంబం అవుతుంది కదా అనుకున్నాను....

అంతలో మార్కెట్టు కెళ్ళిన వాళ్ళు తిరిగి వచ్చారు. శాంతి రెండు చేతులతో రెండు బరువు సంచులను పట్టుకొని చెమట్లు కక్కుతూంది... నిస్సహాయిలా, నిస్సత్తువా, దీనత్వం ఆమె మొగంలో ప్రస్ఫుటంగా కనబడుతూంది.

లోపల క్రొత్త వాళ్ళను చూడగానే ముందస్తుగా అలివేలు బోలెడు ఆశ్చర్యపోయింది. వాళ్ళను తనవయివు బంధువులుగా పోల్చుకోగానే ఆనందంతో వుక్కిరిబిక్కిరయిపోయింది. సంభ్రమంగా, "ఓ రజితా! అదే సబితా నీవ్వా? అబ్బ! అప్పుడే ఎంత ఎదిగిపోయారే! ఎల్లా వచ్చారు? ఎలా వున్నారు ఏందీ?...పిన్ని బాబాయి కూడా వచ్చరా?" అంటూ ఆప్యాయంగా చేతులు ముందుకు చాపి, ఆనందంగా వాళ్లను వాటేసుకుంది.

అంతలోనే రజిత చంకలోని రాణీని చూచి, కరెంటు షాకు కొట్టినట్టు వెనక్కి తగ్గింది.

'ఎవరీ పాప?' అనబోయి అయోమయంగా బిత్తరచూపులు చూచింది. ఉత్తర క్షణంలో ఆమె బిత్తర చూపులు సూటి చూపులుగా, వాడి చూపులుగా మారిపోయాయి. నిజబంధుజనాన్ని చూచిన ఆనందంతో అంతవరకు 'అంత'యిన మొగం, రజిత చంకలో వున్న రాణీని చూడగానే 'ఇంత'యి వివర్ణమైపోయింది. రాణీని చేసిన సింగారం అలివేలు వంటికి పూసిన ఆవకాయ కారం అయింది. వళ్లంతా మంటలు పట్టినట్లు చిందులు తొక్కసాగింది.

'అవ్వవ్వ' అని చేత్తో నోరు కొట్టుకుంటూ, "ఛీఛీ ఇదేంటే మా పనిమనిషి కూతుర్ని ఎత్తుకొని దీనికీ షోకులన్నీ చేశారు?" అంది.

ఆ మాటకు ఎక్కడో 'పోఖ్రాన్'లో వేసిన 'బిజెపి బాంబు' యిక్కడే ప్రేలినట్లు అక్కడ అందరూ ఆదిరిపోయారు.

ఆ మాటకు వులిక్కిపడి– అదిరిపడి రజిత తన చంకలో వున్న రాణీ వంక చూచింది. రాణీ ఒక దెయ్యప్పిల్లలాగా కనిపించింది. భయంతో వణికిపోతూ తన చంకలో వున్న రాణీని ఛటుక్కున క్రిందకు వదిలేసింది. క్రిందపడ్డ రాణీ ఏడ్పు మొదలుపెట్టింది.

అంతవరకు అయోమయంగా చూస్తోన్న శాంతి, తన కాళ్ళను చుట్టేసుకొని ఏడుస్తోన్న కూతుర్ని భుజాన వేసుకుంది.

వర్లక్ష్మమ్మ దౌడలు నొక్కుకుంటూ, "మాకేంతెల్సే తల్లీ? మీ మావగారు దీన్ని ఆడిస్తోంటే ఇది నీ కూతురే అనుకున్నాం!" అంది.

ఆమాటకు రామ్మూర్తిగారు గతుక్కుమన్నారు. పై సీలింగ్ వంక పైచూపులూ, పక్కగోడలు వంక ప్రక్కచూపులూ చూడసాగారు.

అలివేలు మావగార్నొక ముద్దాయిలాగా చూస్తూ, "ఇదెవ్వరో ఏంటో వీళ్లకు చెప్పే పన్లేదా? ఇంటికి కొత్త వాళ్ళు వస్తే మీరు చేసే నిర్వాకం ఇదేనా!" అని నిలదీసింది.

ఆయన ఎలాగో మాట పెగల్చుకొని–

గొంతు సవరించుకొని, "అయ్యో, చెప్పకపోవ టేమిటమ్మా! మిస్టర్ ఎస్సెస్‌రావుగారికి ఈ పిల్ల మా పనిమనిషి కూతురండీ బాబు అని ఒకటికి రెండుసార్లు చెప్పారు. అయినా ఆయన 'వెరీ నైస్ బేబీ – వెరె నైస్ బేబీ' అంటూ ముద్దులాడుతూ దానిని కిందకు దింపనేలేదు..."అన్నారు.

వర్లక్ష్మమ్మ ఆయన మాటకడ్డువస్తూ, "ఎవరికీ చెప్పింది? మా వారికే? అయ్యో రాధా, ఈయనొట్టి చెవిటి మాలోకమండీ బాబూ!" అంది– మొగిడి వంక కొరకొర చూస్తూ.

ఎస్సెస్‌రావు, "వాట్ వాట్?" అన్నారు.

"గట్టిగా అరచి మరీ చెప్పానమ్మా? అందుకాయన మీరంత బిగ్గరగా చెప్పనక్ఖర్లేదు. ఇదిగో నా చెవులో మిషన్ వుంది. నాకంతా వినబడుతూంది అని ఆయన చెవులో మిషన్ కూడా చూపించారు!"

ఎస్సెస్‌రావు భార్యని, "వాట్ హేపెన్డ్?" అని అడిగాను.

"నాబొంద హేపెన్డ్!" అంటూ

మొగిడ్ని మింగేసేటట్లు చూసింది. తలకొట్టుకుంటూ మళ్ళీ, "మాకర్మ! ఆ చెవు మిషన్ పన్జేసి సావటం లేదు. షిర్డీలో పాడయిపోయింది. అయినా దాన్ని చెవులోంచి బయటికి తీయకుండా– ఇదిలావుంటే ఎవరేం మాట్లాడినా

నాకంతా తెలుస్తూనే వుందంటూ రెండు రోజుల్నుంచీ ఈ మనిషి మమ్మల్ని చంపుకుంటున్నాడు!" అని, మొగుడి వంక కొరకొరా చూచింది.

రామ్మూర్తిగారు, 'అమ్మయ్యా! మన తప్పేం లేదు సుమా!' అని మనస్సులో అనుకొని, రిలీఫ్‌గా గాలి పీల్చుకున్నారో లేదో–

అంతలోకే వులి మీద పుట్రలాగా కోడలు మళ్ళీ కోపంగా, మా బాబాయిది

సరే చెవులు వినిపించవు! మరి మీకేమైంది?



ఇటీవల కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో చెన్నై కళాసాగర్ స్ఫూర్తితో "కళాసాగర్ సిరిసిల్ల" అనే కళా సంస్థను ప్రముఖ కవి, విఖ్యాత ఎం.ఎస్.రెడ్డిగారు ప్రారంభించారు. ఈ సందర్భముగా వివిధరంగాలలో కృషి సల్పిన ఐదుగురికి విశిష్ట పురస్కారాలను అందచేశారు. వారిలో 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు' మాజీ ప్రధాని పి. వి.నరసింహారావు గారికి ప్రకటించగా , ప్రముఖ ఆర్థికవేత్త డా.చెన్నమనేని హన్మంతరావుగారు, సాహితిరంగంలో డా.నలిమెల భాస్కర్, వైద్యరంగానికి చెందిన డా.భాస్కర్ మాడేకర్, కళారంగానికి చెందిన కళాకృష్ణులు పురస్కారాన్ని అందుకున్నారు. సభకు తెలంగాణా తొలి కథకుల్లో ఒకరు గూడూరి సీతారాం అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి కృష్ణ, రాళ్లపల్లి, కుమారి జ్యోతిరెడ్డి, గౌరవ అతిథులుగా పాల్గొన్నారు.

మీకు కళ్ళు కనిపించలేదా- వీళ్ళు ఈ మడ్డి ముండను ఇలా తయార్జేస్తుంటే?" అని మండిపడింది.

"ఈసారి కాస్త ఫిరాగ్గా వాళ్ళు లోపల ఏం చేస్తున్నాలో నాకేం తెల్సమ్మా?" అన్నారు.

"అవును, మీకేం తెలుస్తుంది? మీకా దిక్కుమాలిన పేపరుంటే చాలు- దాంట్లో తలదూర్చుకుని కూర్చుంటారు! ఎదురుగుండా ఏం జరుగుతున్నా ప్టదు. అంతా మా ఖర్మ! ఎవర్నేం అనుకొని ఏం లాభం?" అని దురుకొట్టుకుంది.

సబిత "ఈ పిల్ల నీకూతురనుకున్నాం! మీ డర్టీ సర్వెంట్ మెయిడ్ డర్టీడాటరని మాకేం తెల్సు? ఈ దొంగముండకు క్లినికల షేంపూతో హెడ్ బాత్ చేయించాం!" 'ఛాఛా' 'ఛీఛీ' అంటూ తెగగింజుకుంది.

"ఓరి దేముడోయ్! ఈ డర్టీ రాస్కెల్‌కి పియర్స్ సోపుతో వళ్లంతా రుద్ది రుద్ది స్నానం చేయించామే!"

"ఏర్టలీ పౌడరు ఈ మడ్డిముండ ముగానికి పట్టించామే"

'నీవ్వు బజార్నుంచి వచ్చేసరికి నిన్ను సర్‌ప్రైజ్ చేయాలని దీనిని రెడీమేడ్ కొత్తగౌన్ తొడిగి దీన్నింతా నీట్‌గా తయార్జేశాం? మాకేం తెల్సు ఇది నీ పనిదాని కూతరని?"

"మైగాడ్! ఈ మురికి ముండచేత కలకత్తా రసగుల్లాలు తినిపించాం! ఛీఛీ! అంటూ నెత్తీ నోరూ బాదుకున్నారు, ముక్కూమొగం చిట్లించుకన్నారు.

వాళ్ళకు అంతదాకా, లిటిల్ ఏంజిల్‌గా అనిపించిన రాణీ ఇవ్వడు డర్టీక్రీచర్‌గా కనిపిస్తోంది. ఆ పెళ్లీడు కాలేజీ గరల్స్- రజితా సబితలిద్దరూ ఆ పనిదాని మీద కసిపట్టలేక వుక్కురోషం వుండబట్టలేక తల్లిచంకలోవున్న దాని నెత్తిమీద చెరో రెండు మొట్టికాయలు వేశారు. అప్పటికే బాగా చెదిరిపోయి హడలిపోయివున్న రాణీ ఆరున్నొకరాగం అందుకుంది.

**వర్లక్ష్మమ్మ మళ్ళీ వంజుకుంది.**

అయ్యొయ్యో బరంపురం బజార్లలన్నీ తిరిగి తిరిగి మూడొందలు రూపాయలు పోసి కొన్నాం, బంగారం లాంటి గౌను ఈ పాపిష్టి ముండకు కట్టబెట్టారు గందే బొందల్లారా" అని తెగగింజుకుంది.

రాణీ ఏడ్పు ఆపేసి భయంతో తల్లిని బల్లిలాగా కరచుకొని వర్లక్ష్మమ్మ మాటలు వింటూ వూరికే ఆమె మొగం వంకే చూస్తోంది.

నా మొగంలో కోతులాడుతున్నాయా నా వంకే చూస్తోన్నవు నీ ముష్టి మొగానికి మూడొందల రూపాయల గౌనును కావాల్సి వచ్చిందా? సింగారించుకుంది చాలు! ఇంకా విప్పలేవేమే ముండా విప్పూ" నిప్పలు కురిసే కళ్ళలో రాణీవంక అసహ్యంగా చూస్తూ పెద్ద పెద్ద కేకలతో గద్దిస్తూ రాణీ మీద మీదకు వస్తోంది.

చుట్టం పిన్ని వంతపలుకుతూ అవివేలు కూడా "విప్పతావా లేదా విప్ప విప్పవే ముట్టిముంటా అంట మరో వైపు నుంచి రాణీ మేరకు దాడిచేస్తోంది.

ఇద్దరు ఆడవాళ్లూ కలిసి చెరోక వైపు గుజుతుంటే రాణి భయంతో బెదిరిపోయినట్టు మళ్ళీ ఏడ్పు మొదలుపెట్టింది...

శాంతి ఏడ్పు గొంతుతో రోషంగా వుండండమా వుండండి గుంజుతుంటే మీ గౌన్లు మా కేం వద్దు. భయంతో బిడ్డ తెదిరిపోతుంది నేను విప్పియిస్తానుండండి అంటూ కూతురు వంటి మీద వున్న కొత్తగౌన్లు చరచరా విప్పదీసింది.

"ఇదిగోనమ్మా, మీ గౌను మీరే తీస్కోండి" అని ఆ గౌన్లు వర్లక్ష్మమ్మ చేతిలో విసురుగా పెట్టింది. దాన్ని రెండు వ్రేళ్ళతో దూరంగా ఎత్తి పట్టుకుని దానివంక అసహ్యంగా చూస్తూ దీనిని కొన్నవేళ మంచిదిగాదు" అంది.

శాంతి తన చేతకాని కోపాన్ని, నిస్సహాయతనూ కూతురు మీద చూపిస్తూ మాయదారి ముండా నీ ఒతుక్కి రెడీమేడ్ గౌన్లు కావాలంటే అని తిట్టుటూ జట్టుపట్టుకొని దాన్ని కిందకు వంగదీసి దాని వీవుమీద ఛెళ్ళుచెళ్ళున బాదింది. వట్టి వంటి మీద పడిన దెబ్బలకు బుసబసుమని వాతలు వేలాడాయి. తల్లి కొర్చె దెవ్వలకు పట్టుకోలేక రాణి గుక్కపట్టి ఏడుస్తోంది...

"నువ్వు పట్టింది 15 ఏళ్ళ కడుపునే పాచి పన్లు చేసుకొని పాచిమెతుకులు తినేదాని కడుపున పడ్డావ్! పనిముండదు వుట్టిన దానిని పనిముండగానే వుండాలే నీ బతుకెంత నీవ్వెంత పాపిష్టిముండ నీకీ సోకులన్న కావాలంటే కంతిరిముండా" అని కూతుర్ని తిడుతూ తనని తాను తిట్టుకుంటూ లుంగలు చుట్టుకొని ఏడుస్తోన్న కూతుర్ని కోపంగా రెక్కపట్టుకొని బరాబరా ఈడ్చుకుంటూ మధ్యమధ్యలో మళ్లీ బాదుతూ ఏడ్చుకుంటూ యింటిదారి పట్టింది. ●

## మహిళా విజయం



ఒక మహిళ కేవలం నాలుగు వందల రూపాయల పెట్టుబడితో ప్రారంభించిన ఒక సంస్థ కేవలం ఆరేళ్ళ వ్యవధిలో భారతదేశంలోనే అతి పెద్ద వ్యాపార సంస్థగా రూపుదిద్దుకుందంటే దీని వెనుక ఆమె కృషి, పట్టుదల, దీక్ష, కార్యదక్షత ఏమేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఏటా యాభై లక్షల వ్యాపారాన్ని ఈ సంస్థ నిర్వహిస్తోంది.

కలకత్తా మహానగరంలో ఉషా మహేశ్వరి 1992లో నాలుగు వందల నలభై రూపాయలు వెచ్చించి శారీ ప్రింటింగ్‌ను ప్రారంభించింది. నాలుగైదు చీరలను కొనుగోలు చేసి వాటిపై చక్కటి ప్రింటింగ్, పెయింటింగ్‌ను చేసి దగ్గరి బంధువులకు, మిత్రులకు విక్రయించడం జరిగింది. అనంతరం రాత్రి సమయాలలో ప్రింటింగ్ టేబుల్‌ను అద్దెకు తీసుకొని చీరల ప్రింటింగ్ వ్యాపారాన్ని ప్రారంభించింది. ఒక్కొక్క చీరను మూడు వందల యాభై రూపాయలకు విక్రయించడంతో క్రమంగా ఖాతాదారుల సంఖ్య పెరిగింది. ఈ వృత్తి కొంత ప్రోత్సాహకరంగా ఉండటంతో 1993 లో 'నిఖార్ శారీస్' పేరుతో కలకత్తా లేక్ టౌన్ ప్రాంతంలో చిన్న యూనిట్‌ను ప్రారంభించింది. అయితే వర్కర్స్ నుంచే కాకుండా మార్కెట్‌లో కూడా అనేక ఇబ్బందులను ఎదుర్కొంది. పురుషాధిక్య సమాజంలో మహిళా ఆధిపత్యాన్ని అంగీకరించడానికి కొంత సమయం పట్టింది.

అయితే ప్రింటింగ్ శారీస్‌కు మార్కెట్ ప్రోత్సాహం ఎక్కువగా ఉండటంతో ఈ అవాంతరాలను ఆమె ఎదుర్కొగలిగింది. కలకత్తాలోని సుమీత్, పాయల్, నిర్మల, ఫాషన్, రాగిని, రోజెల్ తదితర ప్రముఖ వస్త్ర దుకాణ సముదాయాలలో 'నిఖార్' చీరలు స్థానం సంపాదించాయి.

సరైన రంగుల కలయికతో బాటు ఎంబ్రాయిడరీ, స్క్రీన్ ప్రింటింగ్ ఇతర హంగులను జతపర్చడంతో ఉషా మహేశ్వరీ డిజైన్ చేసిన చీరలకు మంచి గిరాకీ ఏర్పడింది. దీనితో దేశంలోని అన్ని ముఖ్య పట్టణాలలో గల పెద్ద పెద్ద షోరూంలలో ఉషా మహేశ్వరి చీరలు దర్శనమిస్తాయి. ముంబాయి, నాగపూర్‌లలో రెగ్యులర్ ఎగ్జిబిషన్‌లను నిర్వహించడం ద్వారా భారీ ఎత్తున ప్రింటెడ్ చీరలు విక్రయిస్తుంటారు.

చిన్న రేకుల షెడ్‌లో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ప్రస్తుతం మూడు అంతస్థుల భవంతిలో నిర్వహించబడుతోంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో స్క్రీన్ ప్రింటింగ్, బ్లాక్ అండ్ హేండ్ ప్రింటింగ్ మొదటి అంతస్థులోను, యాసిడ్ డైస్, ప్రింట్స్ రెండవ అంతస్థులోను ఏర్పాటు చేశారు. 25 మంది పర్మనెంట్ సిబ్బంది కలిగి ఉన్న ఈ సంస్థ రోజూ 150 చీరలపై ప్రింటింగ్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది.